—చవాన్ సుదర్శనరావు

# మమతల బంధనాలు

పడకగది నుండి తల్లిదండ్రుల సంభాషణ వినపడగా సుజాత చెవులు రిక్కించి విన్నది. ఆ సాయంత్రం తనను చూడవచ్చిన వరుని గురించి వారు చర్చించుకొంటున్నారు.

"అదేమి సంబంధమండీ బాబూ! ఒక్క ఉద్యోగముంటే చాలా? అదీ, బోడి జూనియర్ లెక్చరర్ జాబ్. ఆ మాత్రానికే మురిసిపోయి ఆ సంబంధాన్ని తెగ మెచ్చుకొంటున్నారు!"

"అదికాదు సావిత్రీ! అబ్బాయి లక్షణంగా వున్నాడు. మన సుజాతకు మంచి జోడీ అనిపించింది"

"ఇంకా నయం, నన్నడక్కుండా అక్కడికక్కడే ముహూర్తం పెట్టించలేదు. కంటికి కాస్త నదురుగా కనబడితే చాలా? బంధువులు, బలగం లేవు. ఆస్తిపాసులు అంతకు లేవు"

"అదీ ఒకందుకు మంచిదేగదా సావిత్రీ! అత్తమామల పోరుండదు. ఆడపడుచుల సాధింపులుండవు. ఇక ఆస్తి విషయమంటావా? స్థిరాస్తి లేకపోతేనేం? ఇద్దరూ ఉద్యోగాలు చేస్తున్నారు. ఒకరి జీతం బ్యాంకిలో దాచుకొంటే అవసరమున్నప్పుడు అదే అండగా నిలుస్తుంది"

"మీ మాటలు మరీ విడ్డూరంగా వున్నాయి. అభానికి శుభానికి ఆదుకొనడానికని నా అన్నవాడు లేని అనాధకదా! అలాంటి ఏకాకికి పిల్లనివ్వడానికి మీ మనసెలా ఒప్పిందండీ?"

"అబ్బాయి సంస్కారవంతునిలా వున్నాడు. కాణీ కట్నం ఆశించడంలేదు. అలాంటి అల్లుడు లభ్యమవడం మన అదృష్టం"

"మీ తెలివితేటలు తెల్లవారినట్లున్నాయి. కాస్త దూరాలోచన చేస్తే అందుకు కారణం బోధపడుతుంది. నెల తిరగ్గానే తొమ్మిది వందలు చేతిలో పోసే అప్సరసలాంటి అమ్మాయి దొరికితే కట్నమెందుకండీ?"

ఇలా సాగిపోయే తన తల్లి ఆక్షేపణలు వింటుంటే సుజాత మనసు చివుక్కుమన్నది. పెండ్లిచూపులకొచ్చిన రాజేంద్ర ఆమెకు నచ్చాడు. నదురుగా కనబడుతూ కలుపుగోలుతనంగల రాజేంద్రతో తన జీవితం ముడిపెట్టుకోవడానికి తనకెలాంటి అభ్యంతరం గోచరించలేదు. అతడు తన కలల రాజకుమారుడు కాకపోవచ్చు. అయినా అతనితో సహజీవనానికి తనకు ఎలాంటి అభ్యంతరం లేదు.

'కలల రాజకుమారుడు' అన్న నుడి మనసులో మెదలగానే ఆమె గతం జ్ఞప్తికి వచ్చింది. మొగ్గ తొడిగి పుష్పించే వయసులో ఎన్నో రంగురంగుల కలలు. కాశీ మజిలీ కథలలోని రాజకుమారుడు తనలాంటి ఏకవల్లెల చిన్నదానికోసం అన్వేషిస్తూ వస్తాడని కలలు కన్నది. తన అందచందాలను మెచ్చి, పెద్ద హోదాగల ఆఫీసరు మనువాడడానికి వస్తాడని ఆశలు పెంచుకొన్నది. అందుకు తగ్గట్టు తన తల్లి, "జడ్జిగారి కూతురివి. కలెక్టరుగారి మనుమరాలివి. మన హోదా చూచి, నీ అందం మెచ్చి ఏ ఐ. ఎ యస్ ఆఫీసరో పెండ్లాడడానికి వస్తాడు" అంటూ ఊరించేది

సుజాత బియ్యే ఆఖరి సంవత్సరంలో వుండగా ఒక పెండ్లి సంబంధం వచ్చింది. అప్పటికే కలలో కనబడ్డ రాజకుమారుని రూపురేఖలు ఆమె కంటి పాపల్లో హత్తుకొనిపోవడం వల్ల తనను చూడవచ్చిన వరుడు అతి సామాన్యునిలాగ కనబడ్డాడు. ఆ కారణంగా అతడు నచ్చలేదని నిర్మొహమాటంగా తిరస్కరించింది. తల్లిదండ్రులు కూడ ఒత్తిడి పెట్టలేదు. పైపెచ్చు తన తల్లి, తన నిర్ణయానికి హర్షం వెలిబుచ్చింది. పెండ్లి చూపులప్పుడు వరుని చూచిన సుజాత స్నేహితురాళ్ళు మాత్రం ఆమె నిర్ణయంపట్ల విస్మయం వెలిబుచ్చారు.

బియ్యే అయిన తర్వాత సుజాతకు ఇక చదువబుద్ధి కాలేదు. వరాన్వేషణలో వుండి ఇంటివద్ద గోళ్ళు గిల్లుకుంటూ కూర్చోవడం ఇష్టంలేక తండ్రిపరపతితో బ్యాంకిలో ఉద్యోగం సంపాదించింది. అడపాదడపా వచ్చిన సంబంధాలలో కొన్ని సుజాతకు నచ్చక, మరికొన్ని సావిత్రమ్మకు నచ్చక తిరస్కరింపబడ్డాయి

కాలచక్రం తిరిగి మరో మూడేండ్లు గడిచాయి. తన సహాధ్యాయినులందరు పెండ్లయి పిల్లలనెత్తడం చూచి సుజాత మనసులో నిరాశ, నిర్లిప్తత చోటు చేసుకొన్నాయి. కలలలోని రాజకుమారుని రూపు చెదరిపోగా వయస్సు మీరుతున్న సుజాతకు వాస్తవలోకం గోచరించసాగింది. ఒడిదుడుకులు లేకుండా సంసారం నడుపగల్గి, తనను ఆప్యాయంగా చూచుకొనేవాడు లభ్యమయితే అదే పదివేలు అన్న పరిస్థితిలో వున్న సుజాతకు రాజేంద్ర నచ్చాడు.

పెండ్లి చూపులు కాగానే "అబ్బాయి నచ్చాడేమమ్మా" అని తండ్రి అనునయంగా అడిగినప్పుడు సుజాత సిగ్గుతో మొగ్గయింది.

"నా యెదుట సిగ్గెందుకమ్మా, నీకు సమ్మతమేనా?"

మీఇష్టం నాన్నగారూ" కన్నతండ్రికైనా కన్నెపిల్ల అంతకంటే విశదంగా ఎలా చెప్పగలదు? తన సమ్మతిని గ్రహించిన తన తండ్రి కంట్లో వెలుగును చూచి సుజాత ఆనందించింది.

ఆ రాత్రి విన్న సంభాషణబట్టి తనతల్లికి ఈ సంబంధం ఏమాత్రం ఇష్టంలేదని సుజాత గ్రహించింది. మొదటి నుండి ఇంట్లో తన తల్లిదే పైచేయి. జీతంరాళ్ళు తెచ్చి ఆవిడ చేతిలో పోయడమొక్కటే తన బాధ్యత

కాస్తతెరపి చిక్కినప్పుడల్లా వచ్చి సుజాత ప్రక్క కౌంటరులో పనిచేస్తున్న కామేశ్వరరావుతో బాతాఖానీ వేసేవాడు మాటలలో మాటగా అప్పుడప్పుడు సుజాతనుకూడ పలకరించేవాడు అతనితోనూ మాట్లాడాలంటే మొదట్లో బెరుకుగా వున్నా కాలక్రమేణా స్నేహభావంతో మెలిగింది

అన్నట్టు తన తండ్రి ప్రవర్తించేవాడు అందువల్ల తన తల్లి మాటకు తిరుగులేదు. ఏ విషయంలో అయినా సుజాత తల్లిమాటకు అడ్డు చెబితే తనను లాలనగా అక్కున చేర్చుకొని "నీ బాగోగులు నాకు తెలియవటే పిచ్చి సన్నాసీ" అంటూ ఆమె తల్లిమాటే నెగ్గించుకొనేది. అందువల్ల రాజేంద్ర పట్ల తనకున్న అభిప్రాయం వెలిబుచ్చినా తన తల్లి తేలికగా త్రోసివేస్తుందని సుజాత ఎరుగును. అందువల్ల ఇక ఇది కుదరని సంబంధంగా పరిగణించి సుజాత ఆ విషయం తల్లి వద్ద ప్రస్తావనకు తేలేదు.

మరికొన్ని మాసాలు గడిచాయి. తన కౌంటరులో పనిముగించుకొని లంచ్ కోసం బయలుదేరబోతున్న సుజాతకు ముసిముసి నవ్వులు నవ్వుతూ పెండ్లి పత్రికలను పంచి పెడుతున్న రమణి ఎదురయింది.

"మా పెండ్లి బుధవారంనాడు తప్పకుండా రావాలి" అంటూ వివాహ పత్రిక చేతిలో పెట్టిన రమణితో "పెండ్లి కొడుకు ఎవరోయ్" అని సుజాత కుతూహలంగా ప్రశ్నించింది.

"నీ వెరిగినవాడే అకౌంట్సు సెక్షనులో పని చేస్తున్న కృష్ణ"

సుజాతకు నీరసం క్రమ్ముకొచ్చింది. ఇంట్లో నుండి తెచ్చుకొన్న భోజనం తినబుద్ధి కాలేదు. తన తల్లి అడ్డుపుల్ల వేయకపోతే ఈ పాటికి వివాహ పత్రికలో కృష్ణపేరు ప్రక్కన తన పేరు వుండేది.

కృష్ణ ఆ బ్యాంకికి బదలీఅయి మూడునెలలైంది. పని చేస్తున్నది అకౌంట్సు సెక్షనులో అయినా, కాస్త తీరిక చిక్కినప్పుడల్లా వచ్చి సుజాత ప్రక్క కౌంటరులో పనిచేస్తున్న కామేశ్వరరావుతో బాతాఖానీ వేసేవాడు. మాటలలో మాటగా అప్పుడప్పుడు సుజాతనుకూడ పలకరించేవాడు. అతనితో మాట్లాడాలంటే మొదట్లో బెరుకుగా వున్నా, అతని కలివిడితనం వల్ల ఆమె కూడ కాలక్రమేణా స్నేహభావంతో మెలిగేది



ఒకరోజు బ్యాంకి నుండి ఇంటికి బయలుదేరుతున్న సమయంలో కృష్ణ పలకరించి "సుజాతగారూ! ఇంటికేనా" అని ప్రశ్నించాడు.

"అవునండి. చీకటి పడకముందే గూడు చేరుకోవాలి కదా!"

"పెండలాడే ఇంటికి వెళ్ళవలసిన రాచకార్యాలు లేకపోతే కాసేపు పబ్లిక్ గార్డెన్సులో కూర్చొని వెళ్దాము"

అతి చనువు తీసుకొంటున్నాడని సుజాతకు కోపం వచ్చి కృష్ణవైపు తీక్షణంగా చూచింది. ఆ చూపుల అంతరార్థము గ్రహించిన కృష్ణ "నన్ను అపార్థం చేసుకోకండి. మీతో కొన్ని

విషయాలు మాట్లాడాలి" అభ్యర్థనగా చూస్తూ అన్న మాటలకు సుజాత మెత్తపడింది. కొన్ని నెలలుగా తనతో పరిచయమున్న కృష్ణ ఎన్నడు

అసభ్యముగా ప్రవర్తించని మూలాన అతని నిజాయితీని శంకించనవసరంలేదని తోచి "సరే వెళ్దాము పదండి" అన్నది సుజాత.

మార్గ మధ్యంలో హోటల్లో కాఫీ త్రాగి ఇద్దరు పబ్లిక్ గార్డెన్సు చేరి ఒక మూలన చతికిలపడిన తదనంతరం కృష్ణ ప్రారంభించాడు.

"సుజాతగారూ! త్వరగా ఒక ఇంటివాణ్ణి కమ్మని మా నాన్నగారు జాబులవర్షం కురిపిస్తున్నారు.

"ఇంకేం, హాయిగా పెండ్లి చేసుకోండి. మాకందరికీ పప్పన్నం పెట్టడం మాత్రం మరచిపోకండి"

"కుదిర్చిన సంబంధాలపై నాకు సదభిప్రాయంలేదు. ముక్కూ మొగం ఎరుగని పిల్లను పట్టుమని పదినిమిషాలపాటు చూచి ఒక నిర్ణయానికి రావడం జూదం లాంటిదని నా అభిప్రాయం. ఎన్నిక సరియైనది కాకపోతే జీవితాంతం బాధపడవలసి వస్తుంది"

"పోనీ మీ అభిప్రాయాలకు అనుగుణంగా వున్న అమ్మాయిని చూచి తాపీగా ప్రేమించి పెండ్లాడండి" నవ్వుతూ సమాధానమిచ్చింది సుజాత.

"అలాంటి అమ్మాయిని ఎన్నుకొనడం అయింది కాని ఆమె అభిప్రాయం ఎరుగకుండా ప్రేమించడం ప్రారంభిస్తే భగ్నప్రేమికుడనయ్యే ప్రమాదముంది సుమండీ" అని హాస్యం మేళవించి అన్నాడు.

"ఇంతకు ఆవిడ ఎవరో చెప్పలేదు. మన బ్యాంకిలో పనిచేస్తుందా? అలా అయితే నన్ను రాయబారం జరుపమని అడగడానికి పిలిచారా కొంపదీసి" అని సుజాత చమత్కరించింది. ఆమె ఆ మాటలు అమాయకంగా అన్నవో లేక ఆటపట్టించడానికి అన్నదో తెలియక కృష్ణ తికమకపడి "సుజాతగారూ! నా గురించి మీ అభిప్రాయమేమిటి?" అని సూటిగా ప్రశ్నించాడు

"మధ్యన నా అభిప్రాయానికి అవసరమేమొచ్చింది! ఆ ప్రశ్నను మీరు ఎన్నుకొన్న అమ్మాయిని అడగండి" అంటూ తేలికగా సమాధానమిచ్చింది.

"సమ్ముఖానికి రాయబారమేల అని పెద్దలు అన్నారుకదా! నన్ను అపార్థము చేసుకోకుండా సాంతంగా వినమని ప్రార్థన. చల్లకువచ్చి ముంతను దాచడమెందుకుగాని, నేను ఈ బ్యాంకికి వచ్చినప్పటినుండి మిమ్మల్ని గమనిస్తున్నాను. మీరు అన్ని విధాలుగా నన్ను ఆకట్టుకొన్నారు. వాకబుచేయగా మీరు అవివాహితులని తెలిసింది. ఇద్దరికులాలు కూడ కలిశాయి కాకపోతే శాఖాభేదం వర్ణాంతర వివాహాలు జరిగే ఈ రోజుల్లో శాఖాంతరం గురించి అంతగా పట్టింపులు వుండవనుకొంటాను. మన వివాహం మీకు ఆమోదయోగ్యమయితే నాకంటే అదృష్టవంతుడు వుండడను కొంటాను" అని ఉద్వేగంగా చెప్పిన మాటలు విని మౌనం వహించింది.

సుజాత సాంప్రదాయ కుటుంబంలో పుట్టి పెరిగినందువల్ల తన తల్లిదండ్రుల ప్రమేయం లేకుండా వివాహ ప్రసక్తి రావడం తాను వూహించని పరిణామం.



## మంచి పేరు

"ఆ లేడీ డాక్టర్‌కి మంచి పేరుంది. ఆమె దగ్గరకెళ్ళమన్నావు. నా జబ్బేమీ నయం కాలేదు" నిష్ఠూరంగా అన్నాడు వినాయక్, సుకుమార్‌తో.

"నేనేం అబద్ధం చెప్పలేదు. ఆవిడ పేరు మంచిదే... జయమాలిని" అన్నాడు సుకుమార్.

—డి. జ్యోతి (సిరిపూర్ కాగజ్‌నగర్)

సుజాత ముభావాన్ని గమనించిన కృష్ణ "పెండ్లి నూరేండ్ల పంట అన్నారు. మీ సమాధానం నాకు వ్యతిరేకంగా వున్నా చిరునవ్వుతో స్వీకరిస్తాను. మొహమాటం పడకుండ సావకాశంగా ఆలోచించుకొని కొద్దిరోజుల తర్వాత చెబుదురుగాని"


ఆ రాత్రి కృష్ణ ప్రతిపాదన గురించి సుజాత దీర్ఘంగా ఆలోచించి యోగ్యుడైన వ్యక్తి ఇష్టపూర్వకముగా పాణిగ్రహణము కోరగా అకారణంగా నిరాకరించడం మూర్ఖత్వమన్న అభిప్రాయానికి వచ్చింది. కాని తన తల్లిదండ్రుల వద్ద ఆ ప్రసక్తి ఎలా తేవాలో తోచక సుజాత మరుసటి రోజలా సతమతమయింది.

రాత్రి భోజనానంతరం తన తండ్రి పుస్తక పఠనంలో నిమగ్నుడై వుండగా సుజాత మెల్లగా అతని ప్రక్కన చేరింది. కూతురు తనతో ఏదో చెప్పాలని తహతహపడుతుందని మాధవరావు గ్రహించి, "ఏమ్మా! ఏమిటి విశేషాలు? బ్యాంక్‌లో పని ఎలావుంది?" అని సంభాషణ ప్రారంభించాడు. సుజాతకు తల్లికన్నా తన వద్దనే చనువు అధికం అని అతడు ఎరుగును.

"పని తేలికగానే వుంటుంది నాన్నగారూ, ఒక్క సోమవారం తప్ప!

"ఆదివారం సెలవు కదా! అందుచేత సోమవారం లావాదేవీలు అధికంగా వుంటాయి మరి?

గదిలో మళ్ళీ నిశ్శబ్దం ఆవహించింది. సంభాషణ ముందుకు సాగకపోవడం గమనించి మాధవరావు కూతురి వీపు నిమురుతూ "పిచ్చి





## ట్రీట్ మెంట్

"డాక్టర్! నిన్న మీరు ట్రీట్ మెంట్ ఇచ్చిన వ్యక్తి చనిపోయాడు........" అన్నాడు కాంపౌండర్.

"అది వాడి ఖర్మ. నాతో చెప్పడం ఎందుకు?" అన్నాడు డాక్టర్.

"అతని కాలూకు మనుషులు కత్తులు కర్రలు పుచ్చుకుని వచ్చారు. మీకు ట్రీట్ మెంట్ ఇవ్వడానికి......." చెప్పాడు కాంపౌండర్.

—వి నారాయణమూర్తి (కడప).

తల్లీ? నాన్నవద్ద నీకు సంకోచమెందుకు? ఏదో చెప్పాలని వచ్చావు కదూ!" అన్నాడు.

"మరేం లేదు నాన్నగారూ! మా బ్యాంకిలో కృష్ణమూర్తి అని ఒక అకౌంటెంటు వున్నాడు...."

"నిన్ను గోలపెడుతున్నాడా ఏమిటి? రేపే మీ మేనేజర్‌తో మాట్లాడి బుద్ధిగా నడచు కొమ్మని హెచ్చరించమంటాను. మీ మేనేజరు నా స్నేహితుడే"

"అదికాదు నాన్నగారూ! అతనిదికూడ మన కులమట"

"అయితే." అని యోచనలోపడ్డ మాధవ రావు బుజ్జకు ఆలస్యంగా వెలిగిన ట్యూబులైటు లాగ కూతురి మాటలలోని ఆంతర్యం కొన్ని క్షణాల తదనంతరంగాని బోధపడలేదు. ఆక ళింపు చేసుకొన్న వెంటనే "అమ్మలూ, అత డంటే నీ కిష్టమేనా?" అని అనునయంగా అడిగాడు.

"నేను ఏ అభిప్రాయానికి రాలేదు నాన్న గారూ! నన్ను పెండ్లి చేసుకొనడం తనకు ఇష్ట మని నాతో అన్నాడు. కాని అతనిది వేరు శాఖ అట అందుగురించి మీకు అభ్యంతరం లేక ఆ విషయం మీరు ఆలోచించండి"

ఎదిగిన కూతురు ఇలాంటి సున్నితమైన విషయాల సైతం కన్నతల్లివద్ద తగిన చనువు లేక తండ్రి వెలిడించవలసిన అగత్యమేర్పడి నందుకు మాధవరావు సిగ్గుతో కుదించుకొని పోయాడు.

వంటగది పనులు ముగించుకొని వచ్చిన సావిత్రమ్మ నవ్వుతూ "తండ్రి కూతుళ్ళు ఏదో మంతనాలాడుతున్నారు. ఏమిటి విశేషం?" అని ప్రశ్నించింది.

"మరేం లేదు సావిత్రీ, సుజాత పని చేస్తున్న బ్యాంకిలో ఒక అబ్బాయి ఉన్నాడట. అతనిది మన కులమేనట అమ్మాయికి తగిన సంబంధమేమోనని వాకబు చేయాలి."

"శాఖాంతరం అంటున్నారు?"

"కులాంతరాలకే అట్టే అభ్యంతరం లేని ఈ కాలంలో శాఖాభేదాల గురించి పట్టించు కొనేదెవరు"

"బాగుందండీ మీ సలహా! ఇంత బ్రతుకు బ్రతికి ఇంటి వెనకాల పడి చచ్చినట్టు నా మెతగా తరతరాలుగా కాపాడుకొంటూ వచ్చిన సాంప్రదాయాన్ని ఈనాడు నట్టేట ముంచాలనుకొన్నారా? మళ్ళీ మనం మన కులస్థులలో తలెత్తి తిరగ్గలమా?

"తల వంపులయ్యే పనేం మనం తలపెట్ట లేదు. కాకపోతే పాత చింతకాయ పచ్చడి లాంటి పద్ధతులకు స్వస్తి చెప్పి కాలాను గుణంగా నడచుకోవాలి"

ఆరు నూరయినా నూరు ఆరయినా నేను మాత్రం ఈ సంకరాన్ని ఒప్పుకోను. తండ్రీ కూతుళ్ళు, కలిసి ఆనవాయితీగా వచ్చే పద్ధ తులను ఉల్లంఘించాలనుకొంటే మీ ఇష్టాను సారమే చేద్దురుగాని. అలా జరిగినా నాడు నేను ఏ నుయ్యో గొయ్యో చూచుకోవలసి వస్తుంది"

ఆ కఠినోక్తులను విన్న మాధవరావు అవాక్కయ్యాడు. చదువు సంస్కారాలున్న సావిత్రి సైతం ఇందుకంత సంకుచితముగా ప్రవర్తిస్తుందో అతనికి బోధపడలేదు.

మరునాటినుండి సుజాత కృష్ణను తప్పించు కొని తిరిగింది.


ఆ రాత్రి రవీంద్రభారతిలో ఒక సాంస్కృతిక కార్యక్రమం ముఖ్య అతిథిరాక తడవైన కారణంగా సభ ముగిసేసరికి చాల పొద్దు పోయింది. సుజాత బస్సునెక్కి తన ఇంటి సమీపంలో వున్న స్టాపువద్ద దిగి ఇంటిదారి పట్టింది. నిర్మానుష్యమైన దారివెంట గుండెలు చిక్క బట్టుకొని నడుస్తుండగా వెనుకనుండి అడుగుల సవ్వడి. తిరిగి చూడగానే గుండె బెత్తెడు జారింది. అంతలో నోట్లోనుండి సారాయికంపు కొడుతున్న ఒక వ్యక్తి పెద్దగా అంగలు వేస్తూ ముందుకు వచ్చి సుజాత చేయి ఒడిసి పట్టుకొన్నాడు. ఆమె పెనుగాలికి కదిలే ఆకులాగా తీవ్రముగా కంపిస్తూ కెవ్వుమని కేక వేసి నరికిన అరటి మొదల్లాగా అచేతనంగా నేల కూలింది.

తిరిగి తెప్పరిల్లేసరికి మరొక వ్యక్తి తన ముఖం మీద నీళ్ళు చిలకరిస్తూ "మీకేం భయం లేదు కాస్త లేచి కూర్చోండి" అన్న మాటలు ఆమె చెవిన పడ్డాయి.

కంగారు పడనవసరం లేదు. ఆ రౌడీ వెధవ పారిపోయాడు! పదండి ఇంటిదాకా వచ్చి మిమ్మలను వదిలి వెళ్తాను."

పరిచయస్తుని లాగా మాట్లాడుతున్న ఆ వ్యక్తి వైపు సుజాత తేరిపార చూచింది. ఎదురుగా రక్తసిక్తమైన దుస్తులతో రాజేంద్ర! తన రక్షణకోసం ఆ రౌడీతో ఘర్షణ పడి గాయపడ్డ రాజేంద్ర!

నీరసంగా లేచి నిలుచున్న సుజాతతో



“కాస్త [illegible] తెప్పుకొని పిలియన్‌మీద కూర్చోండి: ఇంటివద్ద దిగబెడతాను” అన్నాడు.

ఇల్లు సమీపించిన తర్వాత సుజాత స్కూటరు దిగుతూ, “మీకెలా కృతజ్ఞత చెప్పాలో తెలియటం లేదు. దేవుని లాగ సమయానికొచ్చి రక్షించకపోతే నా బ్రతుకు కుక్కలు చింపిన విస్తరి అయ్యేది. పాపం నా మూలంగా మీరు గాయపడ్డారు కూడ” అన్నది.

“ఇంత మాత్రానికి కృతజ్ఞత తెలుప నవసరం లేదు ఉపద్రవంలో వున్న సాటి మానవులకు సాయ పడకపోతే దేవుడు కూడ క్షమించడు. అంతగా కృతజ్ఞత తెలియజేస్తే అది నన్ను ఈ రాత్రి విందు భోజనానికి ఆహ్వానించిన నా మిత్రునికి చెంల్సి వుంటుంది. వాళ్ళింటినుంచీ తిరిగి వస్తుండగా మీరు కనబడ్డారు. వస్తాను గుడ్‌నైట్” అంటూ రాజేంద్ర వెళ్ళిపోయాడు.

పదిరోజుల తర్వాత స్నేహితురాళ్ళతో ఎగ్జిబిషన్ వెళ్ళింది. వారంతా గంటల తరబడి చీరల ఎంపిక చేస్తుండగా విసుగుపుట్టి సుజాత స్టాలు బయటకు వచ్చి ఉబుసుపోకకు జనసందోహాన్ని గమనిస్తూ నిలబడింది అంతలో రాజేంద్ర కనబడి చిరునవ్వుతో “కులాసా?” అని పలకరించాడు.

“నా కులాసాకేమిగాని మీ గాయాలు మానినాయా?”

“వంటికి తగిలిన గాయాలు మానడానికి అట్టేకాలం పట్టదులెండి. అయం తప్పితే గాయమంత సుఖంలేదన్నారు. ఆ సాకుతో వారం రోజులపాటు సెలవు పెట్టి హాయిగా పడక వేశాను”

“మీ గాయాలు చూచి ఆ రోజు మీ శ్రీమతి గారు బాగా కంగారు పడ్డారా?”

“బాగుంది మీ ప్రశ్న! ఆలులేదు, చూలు లేదు, కొడుకు పేరు సోమలింగం అన్నట్టుగా” నవ్వుతూ అన్నాడు

“మీకింకా పెండ్లవలేదా?” అని విస్మయం వెలిబుచ్చి “పెండ్లి చేసుకోవటం దాటవేసి డబ్బు ఆదా చేద్దామనా?” అన్నది నవ్వుతాలుగా.

“అలాంటి వుద్దేశ్యమేదీ లేదండి. కాకపోతే నాకు కొందరు నచ్చక, కొందరికి నేను నచ్చక. ఏదో కారణంగా కాలయాపన జరిగింది” అన్నాడు సుజాతవైపు చూస్తూ.

ఆ చూపులోని నిగూఢార్థము గ్రహించిన సుజాత కుచించుకొనిపోయి నోరుజారి ఆ ప్రస్తావన తెచ్చినందుకు నొచ్చుకొంది.

ఇంతలో తన ఫ్రెండ్స్ స్టాలునుండి బయటకు వచ్చి అతనివైపు ఎగాదిగా చూడడం సుజాత గమనించి రాజేంద్రను వారికి పరిచయం చేసింది.

సభ్యతకోసం వారితో నాలుగు మాటలాడి రాజేంద్ర వారివద్ద సెలవు తీసుకుని వెళ్ళాడు.

“రౌడీ చేతిలో దెబ్బలుతిని నిన్ను రక్షించిన రాజేంద్ర ఇతడేనన్నమాట” అన్నది శాంభవి.

“హీరోలాగ అనుకోవడమేకాదు. అచ్చం సినిమా హీరోలాంటి పర్సనాలిటి. ఇంకేం! నీ రొట్టె విరిగి నేతిలో పడ్డట్టే” అంటూ సరళ ఆట పట్టించింది.

ఆ రాత్రి సుజాత రాజేంద్ర నిష్ఠురోక్తులను, సరళ ఛలోక్తులను, రాజేంద్రపట్ల తన తల్లి విసనుమననం చేసుకొంటు మధనపడుతూ పడకలో పొర్లుతుండగా ప్రక్కగది నుండి మాటలు వినిపించాయి.

“అమ్మాయికి వచ్చిన సంబంధాలను ఏదో ఒక వంక పెట్టి పంపిస్తున్నావు ఇలాగైతే ఈ జన్మలో సుజాతకు పెండ్లవదు. నీ ధోరణి నాకు బొత్తిగా నచ్చలేదు.” అది తన తండ్రి బాధాభరితమైన స్వరం.

“నా ధోరణి మీకెందుకు నచ్చలేదండీ? మన హోదాకు తగిన సంబంధం కుదిరేదాక వేచి వుండటం అపరాధమా? నా కూతురు కాపురం సిరిసంపదలతో తులతూగాలని ఆశించడం నేరమా?

“మా తాతలు, తండ్రులు నేతులు తాగారోయ్ మా మూతులు వాసన చూడండోయ్ అన్నట్టుంది నీ వాదం. ప్రస్తుతం నీవు జడ్జి గారి భార్యవుకావు. ఉద్యోగం నుండి రిటయిర్ అయిన మాధవరావుగారి భార్యవు. కాలానుగుణంగా నడచుకోడం నేర్చుకోవాలి.”

“అయినా మనకేమి తక్కువైందని? ఉన్న ఆస్తి మన తదనంతరం దానికే సంక్రమిస్తుంది కదా! కొబ్బరిని చూపిస్తే కొండమీది కోతి అయినా దిగి వస్తుంది. కాకపోతే మనకు నచ్చిన సంబంధం వచ్చేదాక కాస్త ఓపిక పట్టాలి.”

“బాగుంది నీ సమర్థన! ఆ అనసూయమ్మను ఎరుగుదువుకదా! తన కూతుళ్ళకు ఘనమైన సంబంధాలు తేవాలని సంవత్సరాల తర




తప్పు

“ధర్మరాజు వంటి వాడే జూదం ఆడాడు. మరి నేనాడితే తప్పు ఎట్లా అవుదే?” అన్నాడు లాకప్‌లో వున్న వెంకయ్య.

“గాంధీ గారిలాంటి వారే లాఠీ దెబ్బలు తిన్నారు. మరి నువు తింటే తప్పా?” అంటూ బాదసాగాడు పోలీసు వెంకటసామి.

—ఎ. రవీంద్రకుమార్ (వైజాగ్)





**బిచ్చం**

"అమ్మా....బిచ్చం తల్లీ..." ఓ ఇంటి ముందు బిచ్చం అడుగుతున్నాడు ముష్టి వాడు.

"అలా పైకి వెళ్ళు........ఇంకా వంట కాలేదు .." అంది ఇల్లాలు.

"ఏమ్మా........ఇంకా అయ్యగారు రాలేదా " అడిగాడు బిచ్చగాడు.

—వి. నారాయణమూర్తి (కడప)

బడి కాలయాపన చేస్తుంది. ఆఖరికి వయస్సు ముదిరి అమ్మాయిలిద్దరు పెండ్లీ పెటాకులు లేక అఘోరిస్తున్నారు. మన అమ్మాయికి కూడా నీ పుణ్యమా అంటూ అదే గతి పట్టితే ఆ జన్మాంతం ఏడుస్తూ కూర్చోవాలి. నీ మనస్సులో ఏముందోగాని, అమ్మాయికి నచ్చ తమైన సంబంధాలను సైతం తిప్పికొట్టేవు. కన్నకూతురి అభీష్టాన్ని మన్నించడంపోయి అందుకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్న నీవూ ఒక తల్లివేనా ?" అని విరిచ్చిపోయిన తండ్రి కంఠం.

కొన్ని క్షణాల భయంకర నిశ్శబ్దం తర్వాత సుజాతకు తనతల్లి వెక్కి వెక్కి ఏడుస్తున్న శబ్దం వినపడింది. రోదనానంతరం కంపించెడి కంఠంతో "మీరన్నట్టు నేను తల్లిని కాదండీ ! స్వార్థపరురాలైన పెనుభూతాన్ని. ఒక్కగా నొక్క నలుసని దానిమీదే ప్రాణాలు పెట్టుకొని బ్రతుకుతున్నాను పెండ్లి కాగానే అది మన ఇల్లు వదలి మెట్టినింట్లో శాశ్వత స్థావరం చేసు కొంటుందన్న తలంపురాగానే నాలో కంపర మెత్తుతుంది. అందువల్ల కూతురి పెండ్లిప్రసక్తి రాగానే నాలో ఏదో దయ్యం ఆవహించి నన్నిలా ఆడించింది" అన్న మాటలు విన బడ్డాయి.

"ఊరుకో సావిత్రీ. ఆడపిల్లలను కన్న తల్లిదండ్రులకు ఈ ఇడుములు తప్పవు. ఏ అయ్యకోసమో కని పెంచాలి. కాళ్ళు కడిగి కన్యాదానం చేయాలి. కన్నీళ్ళతో అప్పగింతలు పెట్టాలి. ఇది ఆనవాయితి. మనకు కూతురైనా కొంచెమైనా అదొక్క తే. అయినా సంతానంపై మమత వారి సుఖమయ జీవనానికి అడ్డుగోడ కాగూడదు"

తన తల్లిని అంతరంగంలో సంక్షోభాన్ని ఆ కళింపు చేసుకొన్న సుజాత చకితురాలయింది. ఒకే సంతానంగా అందులో ఆడపిల్లగా జన్మిం డం తల్లిదండ్రులకు ఒక శాపముగా పరిణ మిస్తుందని గ్రహింపురాగానే ఆమెకు తన తల్లి పట్ల ఎనలేని సానుభూతి కలిగింది.

మరునటి ఉదయం కాఫీ త్రాగుతుండగా "అమ్మడూ ! ఇదివరకు కృష్ణమూర్తి అని ఒకతను మీ బ్యాంకిలో పనిచేస్తున్నాడన్నావు. అతనికి ఏ పెండ్లి సంబంధంగాని నిశ్చయిం కాలేదు కదా !" అని సావిత్రమ్మ కూతురిని ఆప్యాయంగా ప్రశ్నించింది.

"నిశ్చయమవడం పెండ్లవడం కూడ జరిగి పోయాయి"

"అయితే మీరు వెంటనే మా అన్నయ్యకు జాబు వ్రాయండి సుజాతకు సంబంధం చూడ మని" అన్నది సావిత్రమ్మ తన భర్తను ఉద్దే శించి.

తన తల్లిలో కలిగిన పరివర్తనకు సుజాత ఆనందించింది. ఆ క్షణంలో ఆమెకు ఆనాడు తిరస్కరింపబడినా ఈ నాటికీ తనపట్ల అను రక్తిగా మెలగుతున్న రాజేంద్ర జ్ఞప్తికి వచ్చాడు.

ఆ రోజు బ్యాంకినుండి రాజేంద్రకోసం ఆతని కాలేజికి ఫోనుచేసి "హలో రాజేంద్ర గారూ! ఈ సాయంకాలం మీకు తీరికగా వుంటే అయిదు గంటలకల్లా మా బ్యాంకు వద్దకు రాగలరా ?" అని సుజాత అడిగింది.

"ఏమిటి విశేషం ? మళ్ళీ ఎవరైనా రౌడీ వెంటబడుతున్నాడా ? బాడీగార్డు కావలసి వచ్చిందా ? అంటూ రాజేంద్ర కొంటెగా ప్రశ్నించాడు.

"సిటీలో రౌడీ వెధవలు ఎక్కువయ్యారు కదా ! అందుచేత పర్మనెంటుగా ఒక బాడీ గార్డును నియమించదలచుకొన్నాను. ఎటూ మీకు అనుభవం వుంది కాబట్టి మీరు వెంటనే జ్ఞప్తికి వచ్చారు."

సుజాత మాటలలోని ఆంతర్యం గ్రహిం చిన రాజేంద్ర "ఒకమారు జరిగిన భంగపాటు చాలక మళ్ళీ ప్రయత్నించడానికి సాహసం లేదండి"

"చరిత్ర పునరావృతం కాదని మీకు హామీయిస్తున్నాను. సరేనా ! వస్తారు కదా ప్లీజ్" అని సంభాషణ ముగించింది.

❋


తెలుగులో అపురూపమైన
అంబడిపూడి పుస్తకాలు
అద్భుతాలను సాధించండి
విజయవంతంగా జీవించండి
మోహినీ శక్తి
చేతబడులు, పెట్టుడు మందులు, వశీకరణం, ఆకర్షణ శక్తి, క్షుద్రశక్తి, దెయ్యాలు, భూతాల రహస్యాలు రూ.10/-
తాంత్రిక శక్తి - రూ. 10/-
ఆనందయోగం - రూ. 10/-
ఇతరుల ప్రయోగాన్ని ఎదుర్కోడానికి అద్భుతశక్తులు సాధించడానికి తనంగా సులభంగా అనుసరించిన యోగ రహస్యాలు!
హిప్నాటిజం రూ. 5/-
హిప్నాటిజం ప్రయోగం రూ. 10/-
హిప్నాటిజం సాధన - సమ్మోహన శక్తి ప్రయోగ రహస్యాలు - సులభంగా ప్రయోగించే విధానం
సంకల్పబలం-1 భాగం 5/- రూ
సంకల్పబలం-2 భాగం 10/- రూ
దీర్ఘాయుశ్శక్తి — 10/- రూ.
పిరమిడ్ శక్తి - రూ. 10/-
సెక్స్ విద్య - వెల 10/- రూ
వి.పి.పి. పద్ధతి లేదు
విజయవాడ 3